కెరటం
(సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 19, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం

- రుణమాఫీతో రైతుల్లో ఆనందోత్సవాలు
- బృహత్తర కార్యక్రమాలన్ని కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- ఇది సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు
- నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ సందర్భంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మిగతా 3లో..

పెద్దవాగు వరద ఉధృతిపై ప్రజలను అప్రమత్తం చేయండి

- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు ఫోన్
- ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశం
- ఏపీ ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని అభయం

4

యువజనోత్సాహం..

- ఆర్యవైశ్య యువజన విభాగం జిల్లా కమిటీల నియామకం
- సంఘం అధ్యక్షులుగా పసుమర్తి కిషోర్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ సాయికుమార్
- నియామక పత్రాలు అందజేసిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్
- దారా రమేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు

6

అర్హత ఉన్న రైతులకు రుణమాఫీ అమలు జరుగుతుంది

- కలెక్టర్

6

అత్యాధునిక వైద్యం అతితక్కువ ధరలతో
కావ్య హాస్పిటల్స్
ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు
మొట్టమొదటిసారిగా మన ఖమ్మంలో
20/- రూ॥ల క్లినిక్
ప్రతినెల ఆఖరి ఆదివారం
ది. 28-07-2024 నుండి ప్రారంభం
షుగర్, బి.పి., థైరాయిడ్, జనరల్ వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు
క్రిటికల్ కేర్ ఐసియు స్పెషలిస్ట్
డా॥ కావ్యచంద్ యాలముడి
M.D.General Medicine, PG Diploma in Clinical Endocrinology & Diabetology (RCP-UK), FACP (USA) FRSPH (UK),
24/7 Emergency Services
మేనేజిమెంట్
రవీందర్ యాలమూడి, ఛైర్మన్
అన్నిరకముల వ్యాధులకు డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు 20/- రూ॥లు మాత్రమే.
For Appointment : 7013911469, 9704617383 9603202799
కావ్య హాస్పిటల్స్
ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
ఇం.నెం. 9-1-193/194, పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్,
ఓవర్‌బ్రిడ్జి ప్రక్కన, స్టేషన్ రోడ్, ఖమ్మం.

చేతి వృత్తులకు చేయూత పీఎం విశ్వకర్మ

పల్లె కన్నీరు పెడుతోందో కనిపించని కుట్రల.. నా తల్లీ బంధీ అవుతుందో కనిపించని కుట్రల..కమ్మరి బావిల తుమ్మల మొలిసెను..కుమ్మరి కొలిమిల దుమ్ము పేరెను..పెద్ద బాడిస మొద్దు బారినది.. సాలెలల మగ్గం సడుగులి రిగినది.. చాకలి పొయ్యిలు కూలిపో యినవి.. చేతి వృత్తుల చేతులిరిగిపోయే.. గ్రామస్వరాజ్యం గంగలోన కలిసే నా పల్లెల్లోన.. 'కుబుసం..' హీరో శ్రీహరి నటించిన సినిమాలో ప్రజాకవి గోరటి వెంకన్న రాసిన పాట ఒక్క తెలంగాణ, ఏపీలోనే కాదు.. యావత్ దేశంలోని పల్లెల ముఖ చిత్రాన్ని.. ముఖ్యంగా చేతి వృత్తి దారుల దయనీయిమైన జీవితాలకు అద్దం పడుతుం ది.. ఈ పాటలోని సాహి త్యం కులవృత్తుల బతుకు చిత్రాన్ని మన కండ్లముందు ఉంచారు. పల్లెల్లో కుల వృత్తుల కుత్తకపై ఆధునికత, ప్రపంచీ కరణ అనే కత్తి వేలాడుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం పల్లెల్లోని చేతి వృత్తి దారులను కాపాడేందుకు వారికి ఆర్థిక స్వావలంభన అందించి వారికి వృత్తి శిక్షణల నైపుణ్యం అందించి, రుణాలు సైతం అందించ డమే కాకుండా పనిముట్లు, ఆర్థిక సాయంతో కుల వృత్తి దారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఒక బృహత్తర పథకాన్ని అమలుచేస్తోంది. అదే 'ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం..'. దేశ వ్యాప్తంగా తొలి ఐదేండ్లలో ముప్పై లక్షల మందికి రుణ-సాయం అందించి ఆదుకునేందుకు ప్రభుత్వం రూ.13వేల కోట్ల నిధులను కేటాయించింది. ఈ పథకం నిర్వహణ ఖమ్మం జిల్లాలో ఏ స్థాయిలో అమలవుతోంది.. ఎంతమంది దరఖాస్తులు చేసుకున్నారు..? అనే అంశాలకు సంబంధించి ఖమ్మం జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కే.అజయ్ కుమార్ కెరటం న్యూస్‌కి ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందుకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే..

దేశవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలకు భరోసా..

పథకం అమలుకు రూ.13వేల కోట్లు కేటాయింపు

- విశ్వకర్మ జయంతి రోజున అట్టహాసంగా ఆరంభించిన ప్రధాని
- ఖమ్మం జిల్లాలో పరిశీలనలో 13,415 మంది దరఖాస్తులు
- రుణాలు, వృత్తి నైపుణ్య శిక్షణతో ఆదుకుంటాం..
- కెరటం న్యూస్‌తో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం అజయ్‌కుమార్

వనం నాగయ్య, కెరటం న్యూస్:

సాంప్రదాయ వృత్తుల్లో విప్లవాత్మక మార్పులు..

మనదేశంలో దాదాపు 5 లక్షల గ్రామాలున్నాయి. దాదాపు అన్ని గ్రామాల్లోనూ చేతి వృత్తుల వారి సంఖ్య గణనీయంగా ఉన్నది. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మంగలి, చాకలి, వడ్డెర, అవసలి, కంసాలి తదితర కుల వృత్తులను తమ తమ కళలను వంశపారంపర్యంగా కొనసాగిస్తూ వస్తున్న వారందరినీ "విశ్వకర్మలు"గా పిలుస్తున్నాం. వేగంగా పురోగమిస్తున్న ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్) మూలంగా సాంప్రదాయ వృత్తుల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని జీఎం అజయ్‌కుమార్ తెలిపారు. ఆయా రంగాల్లో కొత్త విజ్ఞానం, ఆధునికత, సరికొత్త పరిజ్ఞానం, యాంత్రీకరణ నానాటికీ పెరుగుతున్నాయని అజయ్‌కుమార్ వెల్లడిం చారు. అలాంటి పోకడలను అందిపుచ్చుకోవాలంటే నైపుణ్యం, ఆర్థిక దన్ను చాలా కీలకమని అన్నారు. అందుకే ఆయా వర్గాలకు చేయూతనిచ్చి, వారి జీవత ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలన్న సదాశయంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అమల్లోకి తెచ్చిందన్నారు. సరిగ్గా విశ్వకర్మ జయంతి రోజైన సెప్టెంబర్ 17న ప్రధాని మోడీ ప్రారంభించారని అన్నారు. తొలి విడతగా దేశంలోని 30లక్షల కుటుంబాలకు ఆర్థిక రుణ సాయం అందించేం దుకు గాను రూ.13వేల కోట్లను కేటాయించారని ఐదేండ్ల పాటు ఈ నిధులను విడతల వారీగా సద్వినియోగం చేసి కులవృత్తి దారుల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. ఓబీసీకి చెందిన సుమారు 18కిపైగా కుల వృత్తి దారుల కులాలకు వడ్డీ రాయితీ రుణాలు అందించనున్నారు. తొలి విడతగా రూ.1, రెండో విడతగా రూ.2లక్షలు 5శాతం వడ్డీ రాయితీతో రుణసాయం చేస్తారని జీఎం అజయ్‌కుమార్ తెలిపారు. రుణాలు అందుకునేందుకు అర్హత ఉన్న వారికి పనిముట్లు, డిజిటల్ లావాదేవీలు, మార్కెటింగ్, తదితర కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో పరిశీలనలో 13,415మంది దరఖాస్తులు..

ప్రధాని మోడీ ప్రారంభించిన ఈ పథకంలో సాంప్రదాయ కుల వృత్తిదారులకు పథకం వర్తిస్తుందని జీఎం అజయ్‌కుమార్ తెలిపారు. ముఖ్యంగా సాంప్రదాయ వడ్రంగి, బంగారు ఆభరణాలు, స్వర్ణకారులు, శిల్పులు, విగ్రహాలు తయారు చేసేవారు, కుండలు తయారు చేసేవారు, చాపలు, చీపుర్లు, దోబీ, టైలర్, చేతి వలలు తయారు చేసేవారు, చెప్పులు కుట్టేవారు, తాపీ కార్మికులు, క్షౌర వృత్తిదారులు, బొమ్మలు, పూలదండలు, రజకులు, పడవలు తయారు చేసేవారు, ఇంటి తాళాలు తయారు చేసేవారు, ఇలా 18 కుల వృత్తిదారులకు వడ్డీ రాయితీతో రుణాలు అందిస్తామని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్ తెలిపారు. ఈ పథకానికి గాను ఇప్పటికే ఖమ్మం జిల్లాలో కులవృత్తి దారులను కలిసి వారికి ఈ పథకం గురించి అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకొచ్చామని జీఎం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13,415 మంది తమ దరఖాస్తులను తమ కార్యాలయా నికి పంపారనీ, వాటిలో 7,288 దరఖాస్తులు పరిశీలన చివరి దశలో కలెక్టర్ వద్ద ఉన్నాయని ఆయన తెలిపారు. పెండిరగ్‌లో ఉన్న 6,127 దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలన పూర్తిచేసి వీటన్నింటికీ అతిత్వరలోనే కలెక్టర్ సారథ్యంలో నిర్ణయం తీసుకుని రుణాల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

पी एम विश्वकर्मा
सामर्थ्य

లబ్దిదారుల జీవన ప్రమాణాలు పెంచుతాం..: జీఎం అజయ్‌కుమార్

స్వయం ఉపాధిగా తమతమ వృత్తిలో చేతి పనిముట్లను ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనుల వారు, ఇనుప పనిముట్లను చేసే కమ్మరి, కంసాలి వారు, చర్మకార వృత్తిలోని మోచీలు, వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమ్మత్తులు చేసేవారు, బీట కమ్మరి, బంగారు వెండి తయారు చేసే అవసలివారు, కుండలు చేసే కుమ్మరి, బుట్టలు అల్లె మేదరి వారు, ఇంటి నిర్మాణ పనుల్లో ఉండే ఉప్పరి వారు, పొరకలు తట్టలు చేసే ఎరుకలి వారు, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లే వారు, దర్జీ ఇంకా చేపలు పట్టే బెస్తవారు ఇలా మొత్తం 18 కులవృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుందని జీఎం అజయ్‌కుమార్ తెలిపారు. ఈ క్రమంలో 18 కుల వృత్తుల వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే ఈ పథకం అమలు కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రిత్వశాఖల ద్వారా ఈ పథకం అమలు చేయడం జరుగుతుంది. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు మంత్రిత్వశాఖ ఈ పథకం అమలు కోసం నోడల్ మంత్రిత్వ శాఖగా పనిచేస్తుంది. ఈ పథకం వచ్చే 5 సంవత్సరాలు (2023-24 నుండి 2027-28 వరకు) అమలులో ఉంటుంది. పి. ఎం. విశ్వకర్మ పథకం ప్రయోజనాలును పరిశీలిస్తే.. గుర్తింపు కార్డు మరియు ధ్రువీకరణ పత్రం, టూల్ కిట్ ప్రోత్సాహకం రూ.15వేల రుణం, అందిస్తారు. మొదటి విడత రూ.1,00,000వరకు, తిరిగి 18 నెలలలో చెల్లించాలి. రెండవ విడత రూ.2,00,000 వరకు, తిరిగి 36 నెలలలో చెల్లించాలి. నైపుణ్యం పెంపుదల, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం మరియు వ్యాపార అవకాశాల పెంపుదలకు సంబంధించిన ముఖ్య అంశాలుంటాయి. పి ఎం విశ్వకర్మ గుర్తింపు కార్డు డిజిటల్ గా కార్డ్ కూడా అందజేస్తామని తెలిపారు.



మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దు

- మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన మధిర సిఐ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య

International Day Against Drug Abuse and Illicit Trafficking (IDADAIT)
THEME
evidence ... invest in prevention
TOWN ... ON, MADHIRA.
SHA

మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశాను సారం గురువారం డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో విద్యార్థులతో, మైనారిటీ కాలేజీ విద్యార్థులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, సిబ్బందితో ప్రోగ్రాం ఏర్పాటు చేసి అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు టౌన్ ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ కు అలవాటు పడి మీ జీవితాలను పాడు చేసుకోవద్దని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి జై దాస్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ విద్యార్థులకు వితరణ కార్యక్రమం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో కరుణగిరిలోని జ్యోతి నివాస్ అంధ, మూగ మరియు చెవిటి బాల బాలికల ఆశ్రమం లోని 46మంది బాల బాలికలకు దాతల సహకారముచే బియ్యం, సున్నుండలు, చాకోలెట్స్,గుడ్ డే బిస్కెట్ పాకెట్స్, బత్తాయి, ఆపిల్, దానిమ్మ మరియు అరటిపండ్లను ఆశ్రమం నిర్వాహకులకు సేవా సమితి వారి పక్షనా వితరణ చేయడం జరిగినది. రానున్న రోజులలో పుష్యమి నక్షత్రం రోజున మానసికమగా ఎదుగుదల లేని వారికీ, స్పష్టముగా మాట్లాడలేని పిల్లలకు ముకుంద ట్రస్ట్ వారితో కలసి వారికీ తగిన ఔషదములను ఉచితముగా అందివ్వనున్నట్లు యీ సందర్భంగా సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముకుంద ట్రస్ట్ ఛైర్మన్ శ్రీమతి చెరుకూరి రాజ్యలక్ష్మి గార్లతో పాటు దాతలు మరియు సేవా సమితి సభ్యులు శ్రీ దేవరశెట్టి రామారావు, మోతుకూరి భద్రయ్య, పల్లా లింగయ్య, కొల్లూరి లక్షణ్ గుప్తా, దేవరశెట్టి అశోక్, గజ్జి సూర్యనారాయణ, పెనుగొండ సాయికుమార్, దొంగరి నరసింహారావు, వంకాయల వెంకట రమణ, సూరినేటి మల్లేశం, పులిపాటి సంపత్, సుంకరి పుల్లారావు, కాజా రవికుమార్, ఇద్దేగాని నాగేశ్వర రావు లతో పాటు ఆశ్రమం నిర్వాహకులు సిస్టర్ సోఫియా తదితరులు పాల్గోన్నారు.

దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి..)

సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేరుస్తుందని మరో మారు నిరూపించిందని తెలిపారు. 10 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కొట్ల రూపాయల అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అప్పుల్లో ఉన్నా కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ చేయడం ప్రజా ప్రభుత్వం లక్షణం కాదా అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దేశవ్యాప్తంగా రూ.71 కోట్ల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ఉందని అలాంటిది చిన్న రాష్ట్రం అయిన తెలంగాణ లో రూ. 31 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి ప్రభుత్వం పై అక్కరకు రాని విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. దేశానికి స్వాతంత్రం తేవడం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం చూస్తుంటే బృహత్తర కార్యక్రమాలన్నీ ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దీమా వ్యక్తం చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన, రాహుల్ గాంధీ కి, సోనియా గాంధీకి , మల్లిఖార్జున్ ఖర్గెకు డైనమిక్ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మాత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగేటి శ్రీనివాసరెడ్డికి, ప్రజా ప్రతినిధులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీని సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విషయమని అన్నారు. ఇది కచ్చితంగా ప్రజా ప్రభుత్వమని రైతు సాధించిన విజయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో హర్షత్ రేఖాల వ్యక్తం అవుతున్నాయని, రైతులు సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఒక కార్యక్రమం తర్వాత ఒక కార్యక్రమం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ఉద్యోగ కల్పన క్యాలెండర్ విడుదల వంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో నెరవేర్చబోతున్నట్లు స్పష్టం చేశారు. రైతు రుణమాఫీకి శ్రమించిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ, పాషా, గజ్జి సూర్యనారాయణ, బాణాల లక్ష్మణ్,ప్రతిభారెడ్డి, జ్యోతి, భవాని, పర్వత శ్రీను, బీరెడ్డీ రమేష్, కిలారి అనిల్,ఏలూరి రవికుమార్, బోజెడ్ల సత్యనారయణ, ముజాహిద్దిన్, వాసీమ్, అశ్వంత్, మునగాల కాంతారావు,భూక్యా సురేష్ నాయక్, బడేమియ, అమరనేని బాబురావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ డిడి డబ్బులు వెంటనే వాపస్ చెయ్యాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: గొర్రెల పంపిణీ పథకంలో డిడి డబ్బులు చెల్లించిన వారికి వెంటనే తిరిగి ఇవ్వాలని, ప్రభుత్వ హామీ ప్రకారం 'బి' లిస్టులోని ప్రతి ఒక్కరికి రెండు లక్షల నగదు బదిలీ చేయాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవించకుండా వెటర్నరీ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్ శ్రీ రమణి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. డిడీ డబ్బులు రిటర్న్ కోరుతూ లెటర్లు పెట్టిన వారికి పైఅధికారుల సంతకం కాలేదనే పేరుతో, బ్యాంకులో గ్రౌండింగ్ కాలేదనే పేరుతో, మరికొన్ని యూనిక్ ఐడి తప్పుకొట్టారనే పేరుతో రకరకాలుగా డబ్బులు వాపస్ చేయకుండా నెలలు తరబడి యాదవ, కురుమల్ని అధికారుల చుట్టూ తిప్పుకుంటున్నారని జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య విమర్శించారు. తక్షణమే డిడీ డబ్బులు వాపస్ ఇవ్వడంతో పాటు, ప్రభుత్వ ఎన్నికల హామీ ప్రకారం రెండు లక్షల నగదు బదిలీ యాదవ, కురమల ఎకౌంట్లోకి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అప్పులు తెచ్చి మరి డిడి డబ్బులు కట్టి యాదవ, కురుమలు నష్టపోయారని తెలిపారు. రెండు లక్షలు నగదు బదిలీ చేసే వరకు పోరాడుతామని తెలిపారు. జిల్లా అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరావు మాట్లాడుతూ జీవాలకు సీజనల్ వ్యాధులు సంభవించకుండా వెటర్నరీ మెడికల్ టీంలు ఏర్పాటు చేసి క్యాంపులు నిర్వహించాలని, జీవాల ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వమే భరించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 25 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్, ఎకరం భూమిని కేటాయించాలని కోరారు. ఎజెడి శ్రీరమణీ మాట్లాడుతూ మీ న్యాయమైన సమస్యలను తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా నాయకులు బట్టా కోటేశ్వరరావు, తెల్లబోయిన నవీన్, సత్తి మోహన్ రావు, చింతల నాగరాజు, బట్టా వీరయ్య, తెల్లబోయిన శ్రీను, బట్టా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవాగు వరద ఉధృతిపై ప్రజలను అప్రమత్తం చేయండి

- **అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**
- **భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు ఫోన్**
- **ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశం**
- **ఏపీ ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని అభయం**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. . గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. ఆంధ్రా పరిధి కూడా ఉండడంతో అక్కడి ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని, పెద్దవాగు వరద ఉధృతితో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

రాయల చంద్రశేఖర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- **రాయల మరణంపై మాజీ ఎంపీ నామ విచారం**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: సీపీఐ (ఎం.ఎల్ మాస్ లైన్) కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, కేంద్ర కమీటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, సీనియర్ నేత రాయల చంద్రశేఖర్ అకాల మరణం పట్ల మాజీ బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాల కోసం అలుపెరగని పోరాటం చేసిన కమ్యూనిస్ట్ గా రాయల చంద్రశేఖర్ చెరగని ముద్ర వేశారన్నారు. ఖమ్మం ఎస్ఆర్ %ఉ% బిజి ఎన్ ఆర్ కాలేజీ లో ఆయన విద్యార్థి సంఘం ప్యానెల్ లో జాయింట్ సెక్రెటరీ గా, కూలీ సంఘం నాయకుడిగా, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారన్నారు. రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమ సంయుక్త కిసాన్ మోర్చా ఆలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్ గా, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా పని చేశారన్నారు. రాయల అనేక సమస్యలు ఎదుర్కొన్నప్పటి కి ప్రజల పక్షాన పోరాడారు అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, కేంద్ర కమీటీ సభ్యులు గా చివరి వరకు తాను నమ్మిన సిద్ధాంతాలకు, అంకిత భావంతో పనిచేసిన నేత రాయల చంద్రశేఖర్ అని నామ పేర్కొన్నారు. రాయల చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

మేలురకం మొక్కలు నాటుదాం - హానికర మొక్కలు నివారిద్దాం

మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విరివిగా మొక్కలు నాటాలని పంచాయతీ రాజ్ విశ్రాంత ఉద్యోగి, తెలంగాణ ట్రైబెల్ ఇవంజిలికల్ మిషన్ నిర్వాహకులు ఎన్ బాబురావు అన్నారు. గురువారం సాయంత్రం మధిర కుంటబీడు ప్రాంతంలో పాస్టర్ ఎన్ బాబురావు,ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య వేప, నేరేడు, గానుగ మొక్కలు నాటినారు. అదే విధంగా సమాజంనకు మంచి ఆరోగ్యదాయకంగా ఉండే మొక్కలు నాటాలి అని హాని కలిగించే మొక్కలు నివారించాలి అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండలం పాస్టర్ ఫెలోషిఫ్ కమిటీ బాద్యులు విశ్రాంత ఉద్యోగి టీ జీవరత్నం, జి దయాకర్, జాషువా, జేసుదాస్ టీ బాలరాజు, నథానియేలు తదితరులు పాల్గొన్నారు.

సిడిపిఓకు వినతిపత్రం అందించిన అంగన్వాడి టీచర్, హెల్పర్స్

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: జీఓ నెం. 10ని రద్దు చేయాలనీ రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచుతూ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీఓ ఇవ్వాలనీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలి. 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని కోరుతూ సిడిపిఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేసామని గత ప్రభుత్వం ఎటువంటి స్పందన లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.18,000/-లు వేతనాలు పెంచుతామని, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చింది. హామీలను ఇచ్చిన ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ తీవ్రమైన ఆందోళనకు గురౌతున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి, రైతు సంఘం జిల్లా నాయకులు పార్టీ రామ నరసయ్య, పి పద్మ, ఈ. వరలక్ష్మి, సిహెచ్ పద్మావతి, సిహెచ్ అంజమ్మ ,సునీత, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు విక్రయించిన వినియోగించినా కఠిన చర్యలు

కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం: మాదకద్రవ్యాలు విక్రయించిన వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరించారు. దుమ్ముగూడెం పోలీస్ల ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటప్పయ్య, గణేష్లు మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. యువత విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని గంజాయి, గుట్కా లు, మత్తుపదార్థాలు విక్రయించే, చలామణి అయ్యే ప్రాంతాల సమాచారం తెలిస్తే పోలీసు లకు పోలీసులకు తెలపాలని విజ్ఞప్తి చేశారు మత్తు పదార్థాలు వివిధ రూపంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి, గుట్కాలు విక్రయించిన, వినియోగించిన నేరమేనని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేష్, రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్డు ప్రసాద్‌కు నివాళులర్పించిన సొసైటీ చైర్మన్ కోటవెంకటకృష్ణ

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: మధిర మండలం దెందుకూరు గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ బొడ్డు ప్రసాద్ ఇటీవల కాలంలో దివంగతులయ్యారు. వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ. ఈకార్యక్రమంలో గ్రామ శాఖవూట్ల రాంబాబు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్,పగిడిపల్లి మాధవరావు, పగిడిపల్లి కిషోర్, మేకల కరుణాకర్ దోర్నాల కృష్ణ పగిడిపల్లి శ్రీనివాసరావు దోర్నాల బద్రి బొడ్డు నాగరాజు బొడ్డు వెంకయ్య బాబు పగిడిపల్లి రవీంద్రబాబు పగిడిపల్లి కృష్ణారావు మొదలగువారు పాల్గొని నివాళులర్పించినారు.

రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు

కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షలు రూపాయలు రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు రైతులకు ఇచ్చిన హామీ మేరకు గురువారం రైతులకు రుణమాఫీ నిధులు విడుదల చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు ధన్యవాదాలు తెలిపారు దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో రైతు వేదిక భవన్ లో జరిగిన కార్యాలయంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు నేస్తం పథకంద్వారా రుణమాఫీ మొదటి విడత సందర్భంగా లక్ష రూపాయలు మాఫీ అవ్వుతున్నాయని రైతుల కుటుంబాలలో ఆనందం నిండుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం ని రైతుని అన్ని విధాల ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంసి హెచ్ డాక్టర్ చైతన్య.

కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం: వర్షాకాలం వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎం సి హెచ్ డాక్టర్ చైతన్య అన్నారు గురువారం పర్ణశాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి చిన్న బండిరేవు గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బాలింతరాలుని పరీక్షించినాయన ఆమె తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు ఆర్ఎఫ్ఎస్ సర్వే చేస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఇంటి ఇంటి సర్వే , యాంటీ లార్వాల్ ఆపరేటర్, నీటి గుంటలలో తెమోఫ్స్ ద్రావణం చల్లడం లేదాఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్ తనిఖీ చేశారు ఈ కార్యక్రమం పనశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ రేణుకరెడ్డి పీహెచ్ఎన్ వెంకటనర్సమ్మ హెచ్ ఏ నాగేశ్వరావు ఫార్మసిస్ట్ కృపరాణి పాల్గొన్నారు.

కామ్రేడ్ రాయల చంద్ర శేఖర్‌కు విప్లవ జోహార్లు...

- **న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : సిపిఐ(ఎం-ఎల్)మాస్ లైన్ కేంద్ర నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఇక లేదు. ఈ మాట మింగుడుపడనిది. మన నోటితో పలకలేనిది. అసత్యమైతే బాగుండు అనుకునేది. కామ్రేడ్ ఆర్.సి.ఎస్ మరణ వార్తను కటోరసత్యంగా వినాల్సిందే.అందులో మనల్ని విడిపోతూ మిగిల్చే ఎన్నో నమ్మలేని నిజాలు న్నాయి. జీవించినంత కాలం జ్వలిస్తూ జీవింపజేసిన సజీవ సత్యాలున్నాయి. విలువైన అనుభవాలు న్నాయి.లెక్కించలేనన్ని అనుబంధాలున్నాయి. రాజకీయంగా మరుపురాని అనుభూతులు న్నాయి.వెలకట్టలేని జ్ఞాపకాలున్నాయి.ఈ అన్నింటినీ అందించిన విప్లవ ఆశయాలు, ఆదర్శాలున్నాయి. వీటితో కూడిన ఒక నిండు విప్లవ జీవిత చరిత్ర ఉంది. బ్రతికినంత కాలం ఇవన్నీ ఆయన భౌతిక కాయంతో ముడిపడినవే. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ది పిండిపోలు గ్రామం. వీరి కుటుంబానికి పూర్వ రాజకీయ చరిత్ర ఉంది.నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమాల చరిత్ర పుటల్లో ప్రసిద్ధికెక్కిన కుటుంబం ఇది. పోరాట బీజాలు వారి పెదనాన్న కాలం నుంచే ఏర్పడ్డాయి.కామ్రేడ్ ఆర్ సి ఎస్ కమ్యూనిస్టుగా రూపొందక ముందే ఆ గ్రామంలో అందుకు దోహదపడే భౌతిక రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయి. నాటి నిర్దిష్ట సామాజిక భౌతిక పరిస్థితుల నుంచే ఒక కమ్యూనిస్టుగా రూపొందించడానికి పునాదులున్నాయి. ఆయన ఒక కమ్యూనిస్ట నాయకుడిగా ఎదగడానికి అక్కడి పరిస్థితులు ముందు నుంచే ఉన్నాయి. కామ్రేడ్ రాయల చంద్ర శేఖర్ తన రాజకీయ జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు. కామ్రేడ్ ఆర్ సి ఎస్ రాజకీయ జీవిత చరిత్రను సమగ్రంగా విశ్లేషిస్తే అది రెండు రాజకీయ పరివర్తనలకు గురైనట్లు నిర్ధారించుకోవచ్చు. కామ్రేడ్ ఆర్ సి ఎస్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. విప్లవోద్యమ అవసరాల రీత్యా ఎటు పంపిస్తే అటు,ఏ రంగాని కంటే ఆరంగం వెళ్లి పనిచేశాడు.మన రాజకీయాలు ఏవైనప్పటికీ మంచి వ్యక్తిత్వం కలవాడు. మధ్యతరగతి వర్గం నుంచి వచ్చినప్పటికీ పీడిత ప్రజలతో, ఏజెన్సీ ప్రజలలో కలిసిపోయి పనిచేశాడు. చరిత్ర వీరులెవరు ఆకాశం నుంచి ఊడిపడరు.భూమిలో నుంచే పుట్టి పెరుగుతారు.మట్టి నుంచి మాణిక్యాలు ఉదయిస్తాయి.మట్టి మనుషుల నుంచి లోహ పురుషులు జన్మిస్తారు.మట్టితో సంబంధంలేని విప్లవాలు లేవు,వీర చరిత్రలు లేవు.మట్టి అద్భుతమైనది, శక్తివంతమైనది.మట్టి అనంత బలాలతో కూడుకున్నది. స్పార్టకస్ లను,గారిబార్డీలను మట్టే సృష్టించింది.బోల్షి విక్ లను మట్టే సృష్టించింది.వీర తెలంగాణను, నక్సల్బరీ విప్లవ పంథాను మట్టే సృష్టించింది.గోదావరి లోయ ప్రతిఘటనో ద్యమాన్ని,వీర శ్రీకాకుళ విప్లవోద్యమాన్ని మట్టే సృష్టించింది.అయితే మట్టిని అంటిపెట్టుకున్నంత కాలమే అవి జీవిస్తూ జీవింపజేస్తాయి. జ్వలిస్తూ జ్వలింప చేస్తాయి. కామ్రేడ్ ఆర్ సి ఎస్ తన రాజకీయ పంథా మార్చుకున్న తర్వాత కొద్ది సంవత్సరాలకే ఈ విధంగా మరణించడం బాధాకరమైనది, స్వీకరించలేనిది. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లర్పిస్తూ ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం.

ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో పనిచేస్తున్న వారికి దుస్తులు పంపిణీ చేసిన రాయల

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ : రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పని చేస్తున్న పని వారికి దుస్తులు పంపిణీ చేశారు.ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పని చేస్తున్న వారు రాయల గారిని ఆప్యాయంగా పలుకరించే వారు. చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత నాగేశ్వరరావు గారు వారికి దుస్తులు అందించడం తో వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,మైనారిటీ సెల్ అధ్యక్షులు హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోవడమే మా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి: రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండల పరిధిలో రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన రుణ మాఫీ పండగ సంబరాలలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట తూచా తప్పకుండా రెండు లక్షల రుణమాఫీకి కసురత్తులు చేసి ఈరోజు లక్షలోపు రుణాలను ఒకే తప్పలి మాఫీ చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణం మాఫీ చేయడానికి అనేక షరతులను పెట్టి రైతులుకు ఆశ చూపి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు లేకుండా ఉన్నా సరే రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నిధులు సమకూర్చి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం అంటే ఏదైనా ఉంటే అది మా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. మొదటి విడతలు లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేసి, రెండో విడతలో లక్షన్నర రూపాయలు ఉన్న రైతాంగానికి మొత్తం ఒకే సారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య తాసిల్దార్ అనంతుల రమేష్ బాబు ఎంపీడీవో ఏ రామయ్య వ్యవసాయ శాఖ అధికారి పల్లెల నాగయ్య మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ మండల కాంగ్రెస్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ కిసాన్ సెల్ మండల నాయకులు కొప్పుల గోవిందరావు, రైతులు చింతకాని సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి నాగుల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు శేషగిరిరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బందెల నాగార్జున, సొసైటీ డైరెక్టర్ టైగర్ కొల్లి గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువజనోత్సాహం..

- **ఆర్యవైశ్య యువజన విభాగం జిల్లా కమిటీల నియామకం**
- **సంఘం అధ్యక్షులుగా పసుమర్తి కిషోర్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ సాయికుమార్**
- **నియామక పత్రాలు అందజేసిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్**
- **దారా రమేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు**

కొత్తగూడెం జూలై 18(కెరటం ప్రతినిధి): ఆర్యవైశ్య సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీల ఎన్నిక ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ ముమ్మరం చేశారు. కమిటీలో యువతకు ప్రాధాన్యత కల్పించి వారికి బాధ్యతలు అప్పగించడంలో భాగంగా ఆర్యవైశ్య సంఘం భద్రాద్రి కొత్తగూడెం యువజన విభాగాన్ని గురువారం నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా పసుమర్తి కిషోర్‌ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్ నియమించారు. ఈ మేరకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యెలుగూరి నగేష్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి, పల్లెర్ల చంద్రశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తక్షణ మాజీ ప్రధాన కార్యదర్శి ధార బాబు, కోదుమూరి సత్యనారాయణ, కుక్కడపు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సంఘం ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా తల్లాడ సాయికుమార్‌ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్ నియమించారు. ఈ మేరకు నియామకపు పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యెలుగూరి నగేష్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి, పల్లెర్ల చంద్రశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తక్షణ మాజీ ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పసుమర్తి కిషోర్ పాల్గొన్నారు.

అర్హత ఉన్న రైతులకు రుణమాఫీ అమలు జరుగుతుంది

- **కలెక్టర్**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని జిల్లాలో పటిష్ఠ అమలుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. జిల్లాలో మొదటి విడతగా లక్ష లోపు పంట ఋణాలున్న 57,857 మంది రైతులకు రుణమాఫీ లబ్ది చేకూరుతుందన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12, డిసెంబర్ 2018 నుంచి 9, డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ తెలిపారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసిసిబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా సహకార, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ ఫిర్యాదుల పరిష్కారానికి వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి వారిగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాల ఏర్పాటు పకడ్బందీగా చేపట్టాలన్నారు. సమస్యలు ఏఇఓ, ఎంఏఓ ల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి ఖుర్షీద్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, ఇంచార్జ్ ఎల్డిఎం శివకుమార్, బ్యాంకర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ములను కాటేసిన పిడుగు...

భద్రాద్రి జిల్లా బ్యూరో, కెరటం న్యూస్: భద్రాద్రికొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జమేదారు బంజర గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పిడుగుపాటుకు అన్నా,తమ్ముడు మృతి చెందారు. అపస్మారకస్థితి లోకి మరో మహిళను హాస్పిటల్ కు తరలించారు. మృతిచెందిన ఇద్దరు చిన్నారు ల్లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు బొర్రాచందు (11) బొర్రా సిద్దు (15) ఉన్నారు. పొలం పనులకు వెళ్లిన తల్లిదండ్రులకు తోడుగా వెళ్లిన చందు, సిద్దు భారీ వర్షం తో పాటు పిడుగు పడటంతో చనిపోయా రు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు కుటుంబ సభ్యులను చూసి స్థానికులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ ఘటన లోనే మరో మహిళా రైతును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గడచిన రెండు రోజులుగా దమ్మపేట మండలం వ్యాప్తంగా ఎడతెరపులేని వర్షం కురుస్తోంది.

ఐఐటీ విద్యార్థికి సన్మానం

రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి: కోయచలక గ్రామంలో మేళ్లచెరువు లక్ష్మీనారాయణ మాధవి దంపతుల కుమారుడు మనితేజ ఐఐటీలళలో ఓబీసీ కింద 1826 ర్యాంకుసాధించినందుకు గ్రామ పెద్దలు సాలువతో సన్మా నించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణ చంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదంశెట్టి సీతా రాములు, చెరుకూరి సీతారాములు, అమర అప్పారావు, చెరుకూరి కృష్ణారావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రైతు లక్ష రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మాలోత్ రాందాస్ నాయక్ చిత్రపటాలకు పాలభిషేకం

సింగరేణి కెరటం న్యూస్ ప్రతినిధి: సింగరేణి మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సంత ఆలయ చైర్మన్ సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, ఎస్సీ సెల్ నాయకులు మేదరి వీర ప్రతాప్ (టోనీ), కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, షాదిఖాన చైర్మెన్ షేక్ షఫీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాబు నాయక్, గుగులొథ్ బిముడు నాయక్, బాలు నాయక్, షేక్ యాకూబ్ అలీ , షేక్ యాకూబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.